# నీలాపి రేవు

రచన: రావు శ్రీ

ఆ్రది ఆదివారము. ఉదయము 7న్నర గంటలై నది. ఒకొక్కరేవచ్చి చేరుతున్నారు; ఒక్క అరగంటలో అరువందల జనం పోగయ్యారు. భిన్న జాతులవారు, వివిధ మతాలవారు, నాగరికులు, అనాగరికులు, జ్ఞానులు, అజ్ఞానులు. పిల్లలు, వృద్ధులు, యువకులు, యువతులు, ఒకటేమిటి అన్ని తరహాలవారున్నారు. రైతులు లేరు. జమిందారులూ లేరు; బంట్రోతులున్నారు ఆఫీసర్లులేరు: అధమ, మధ్యమ తరగతులున్నారు ఉత్తమ తరగతివారు లేరు. అంతమంది యెందుకలా నిలబడ్డారో? అందరికీ తెలిసినట్టుగానే యున్నది; అందరూ ఏవో చేతుల్లోపట్టుకుని యున్నారు. కొన్ని పెద్దవి, కొన్ని చిన్నవి, జండా రంగులున్నాయి కొన్నిటికి వాటిలో కొన్నిటికి రాట్నాలున్నాయి- గాంధి జవహరులు పటేల్లున్నారు; రాజేన్‌బాబు లున్నారు, రంగాలు ప్రకాశం లున్నారు; మూడుగుర్రాల బీడీలు నెంబరు టెన్ సిగరెట్టులున్నాయి; లిప్టన్సు టీలు, నీలగిరి కాపీగింజలు అన్ని మార్కులు అన్ని రంగులూ, అన్ని బొమ్మలున్నాయి వాటిమీద- కొందరిదగ్గర తువ్వాళ్లు కొందరిదగ్గర పంచెలు కొందరిదగ్గర అప్పుడే చిరుగుతున్న గుడ్డలు వివిధ రంగులు భిన్నతరహాలుగా ఉన్నారు మనుష్యులు- భానూదయంతో కొన్ని ముఖపద్మాలు వికసించినట్లు వున్నాయి: కొన్నివాడిపోయాయి: కొన్ని డొక్కముక్కులు: గుంటలుపోయిన కళ్లతో నోరు తెరుచుకుని చెవులు నిక్కపెట్టి లోగుడ్లల్లోంచి ఆశాకరమైన చూపులు చూస్తున్నాయి- ఆహా ఇంతమందికి ఒకటే లక్ష్యంగదా? దీనివల్లనేగదా స్వాతంత్ర్యసిద్ధి కలిగింది. ఇంకే మహాత్కార్యం సాధించబోతున్నారో ఈ మహావీరులందరూ, స్వాతంత్ర్యసిద్ధికి పాటుబడుతున్న సమయమందు తనబిడ్డల నందరిని ఒకమాటుచూసి తనకౌగిలిలో ఇముడ్చుకోడానికి ప్రయత్నించి దాస్యశృంఖలాలని తెంపుకోలేక విజయగర్వంతో చూస్తూ ఆనందబాష్పాలు రాల్చిందిదేశమాత- ప్రస్తుతమో ఆశృంఖలాలు తుత్తునియలుగా పడివున్నాయి: బిడ్డలుగా నున్నప్పుడు చందమామని చూపిస్తూ అన్నం తినిపించలేక పోయింది ప్రస్తుతమో.

బిడ్డలు వీరులని పించుకున్నారు. వండిసిద్ధంగా వున్నాయి శాకపాకాలు: వడ్డించడమే తరవాయి. గిన్నెవేపు చూస్తూ కూర్చున్నారు వీరులందరూ.

గుంపులు గుంపులుగా నిలబడి మాట్లాడుకుంటున్నారు. "ఏమోయ్ శాస్త్రిల్లూ చాలా రోజుల్నుంచి ఒకటి అడుగుదామనుకుంటున్నాను- నా దత్తపుత్రుడికి దత్తతఇచ్చిన ఇంటిపేర్గల వాళ్ళపిల్లని చేసుకోవచ్చునా? కూడదా?"

"చేసుకోగూడదు అది మాతృసంబంధమవుతుందన్నాడు" శాస్త్రిలు.

ఐర్లండు రెండవ ప్రపంచ యుద్ధంలో తటస్థంగావుంది. మూడవయుద్ధంలో ఏమిచేస్తుందో కాని ఇలాచేస్తే బాగుండును అని ఏదో లెక్చరిస్తున్నాడు ఒకాయన.

"మనవాళ్ళ కిదో రోగం పట్టుకుంది. మనఇల్లు బాగుచేసుకోలేక ఇతరిళ్లు కట్టడానికి ప్లానులు వెయ్యడం అలవాటైంది" అని మరొక ఆయన.

"మీకే పోలటిక్సు తెలిసినట్టులేదు నిజమైన పాలిటీషియనుది సంకుచితమైన మనస్సు కాదు? మాయిల్లు మీయిల్లు అన్న సంకుచిత భావాలుండవు. అతని దృక్పధంలో జాతిఅంటె వొకటే మానవజాతి అభ్యుదయమంటే వొకటే మానవాభ్యుదయము. వొకటేలక్ష్యంతో వొకటే ఆదర్శంతో మానవ జాత్యభ్యుదయము కొఱకు దారితీసే వాడతడొక్కడే" అన్నాడు ఆయన కోపంతో రోషం కక్కుతూ.

"మీరన్నది నిజమే మన వాళ్ళందరూ తప్పక పాటుపడతారని నా ఉద్దేశము. కాని ఇంటగెల్చి రచ్చ గెలవమన్నారు పెద్దలు" అన్నాడునొక్కుకు పోయిన నోరుతో.

"మిలటరీలోంచి పారివచ్చి ఇన్నాళ్ళవరకూ అజ్ఞాతవాసంలో గడిపిన మనపేరయ్య కొడుక్కి రైల్వేలో వుద్యోగ మిచ్చారుట విన్నావా వెంకయ నాయుడు"

"పోనీండి పిల్లలున్నోడు బతుకుతాడు-"

రైల్వేలో మళ్లీ నాల్గుతరగతులు పెడుతున్నారుట. విన్ననే ప్రకటించారు చూశావా మురళీధర్ అన్నాడు. ఒక స్టూడెంటు.

"డబ్బు హెచ్చయిపోతుంటే ఏమిటి చేస్తారు మోహను"

"ఏమండీ దైవోర్సులట అంటే మనలో మారుమనువులట బిల్లు ప్యాసుచేస్తారుట అంతకంతకీ విచక్షణ లేకుండా చేశారు" అన్నారు. ఒక సనాతనిష్టు ఒక కాంగ్రెసాయనను చూస్తూ.

"సంఘంలోయున్న దుష్టుల్ని నిర్మూలించడానికి పూనుకొన్నాము తప్పేముంది"

"కృష్ణారావుగారూ మీ కోమటిఉద్యోగం ఎలా ఉంది?

"ఎలాఉండేమిటి? గతిలేక చెయ్యడముగాని ఇచ్చేది యేగాని పని చేయించుకోవడము జామున్నర. వస్తున్నానో అంటే ఈ కాగితమువ్రాసి చావమంటారు.

యిలా గందరూ ఎవరికి తోచినది వాళ్లు మాట్లాడుకొంటున్నారు.

"మన నల్లకోమటి పంచదార మూడున్నర అమ్ముతున్నారుట వాడు వారువచ్చిన దగ్గరనుంచి చేస్తున్నాడు కాని వానినెవడూ అడ్డుపెట్టేవాడు లేడు.

"చేతితడి ఆరకుండా వుంచేసరి" అని అంటూంటే గ్రుక్కలు మ్రింగుతున్నాడో క్రాంగ్రెసాయన.

"సర్కారు పెన్షనులు సాంక్షను చేశారుట గవర్నమెంటు యెంతమట్టుకు నిజమో" అన్నాడు వొక ముసలాయన.

ఇస్తే ఆరునెల్ల దివ్వాలి. అదివస్తే పట్టెడన్నము తిందామను కుంటున్నాము. మనంకాస్తా అయిపోయేవరకు అది సాంక్షనుగాదు" అన్నాడు మరోఅతను.

"ఏది తప్పాగొయ్యా ఇంకారాలేదు యెప్పుడు వందుకు తినడమో'' అ అంటూంటే తాళంతో హాజరయ్యాడు రేషను షాహుకారు.

"అందరూ నాకు కార్డునివ్వండి నేను దొంతుపెట్టి ఇస్తాను అలా అయితే గల్లంతువుండదు అన్నాడు ఒకపెద్దమనిషి.

"నాది మీదపెట్టండి" అంటూ అందరూ ఒక్కసారి అతనిమీద పురికారు ''

"ఈడిపిప్పిను లేకపోబట్టి మనకి ఆంధ్రరాష్ట్రం రాలేదన్నాడు" మూకలోకి పెళ్ళిలేనిఒక అశక్తుడు. ఎలాగైతేనేం కార్డులు షాహుకారు ముందు పెట్టబడ్డాయి.

"బాబూ రెండువారాలబట్టి పంచదారివ్వలేదు. ఈవారమైనా ఇస్తారా.

పంచదారవచ్చింది. ఇంకా మాకు నిర్ణయమైన ఖరరాలేదు. అన్నారు షాహుంకారు.

పంచదారకోసమే వచ్చినవాళ్ళంతా బియ్యానికి డబ్బుతీసుకురాలేదు. మా కార్డులిచ్చేయండి అంటూ కొంతమంది తమ కార్డులు తీసికు పోయారు

బాబూ గోధుమలిస్తారా" అన్నాడు వొక మహమ్మదీయుడు

"గోధుమలు నిన్ననే అయిపోయాయి. ఇం దేంటు కోసం ఈ వాళ వ్రాశాము. రేపు ఆర్డరు వస్తే ఎల్లుండి సాయంకాలం తీసుక వస్తాము అవతలెల్లుండి ఇస్తామన్నాడు షాహుంకారు"

అప్పుడే వస్తామంటూ కొంతమంది తప్పుకున్నారు.

"వుప్పుళ్ళు వచ్చివా" అన్నాడు వొకాయన

"వుప్పుళ్ళు స్టాకు రెండు బస్తాలు స్టాకున్నాయి. అవి ఈవాళతో అయిపోతాయి. అవి అయిపోతేనేగాని వచ్చివి తియ్యడానికి మాకు ఆర్డర్సు లేవన్నారు షాహుంకారు"

ఆ రోజుకు ఇంట్లో కొద్దో గొప్పో స్టాకున్న వాళ్ళు తప్పుకున్నారు- వొక పదిమంది మిగిలారు- వాళ్ళలో వొకాయన డబ్బుచాలదు మళ్ళీ వస్తానన్నాడు- మరో ఆయన బియ్యం పోస్తుంటే "అయ్యా సంచి కారి పోతున్నది- మధ్యాహ్నమో, రేపో వస్తాను. ఇప్పుడు కొట్టియ్యండి" అని వెళ్ళి పోయాడు. మరో ఆయన బియ్యము మచ్చుచూస్తూ "వుప్పుళ్లనీ కక్కుర్తిపడినా మరీ దుర్గంధం కొడుతున్నాయి. ఇవితినేకంటే వుపవాసముంటే మంచి దంటూ షాహుంకారిమీద అలిగి వెళ్ళిపోయాడు.

"ఏమి ఏడిసినా మనవేడుగురిమీదే ఏడవాలి" అన్నాడు వొక ఆయన.

ఇంతట్లో సూటు హేటు, బూటుతో వొకాయన వచ్చాడు- చకింగు ఆఫీసరుగారని తెలిసికొని కుర్చీవేశాడు షాహుంకారు.

ఈ రోజు ఏల్సులు వ్రాయలేదేమండీ అన్నాడు షాహుంకారు తొట్రుకుంటూ "ఏది బాబూ ఇప్పుడు ఎనిమిదింపావు అయింది. ఎనిమిదికి వచ్చాము- అదిగో వ్రాస్తామంటూ సుద్దముక్క తీశాడు-" 60న్నర బస్తాల వచ్చిబియ్యం. 20 బస్తాలు 10 చటాకులు వుప్పుళ్లు, 10 బస్తాలు చోళ్లు, 5 బస్తాలు గోధుమలు, 18 మణుగుల పంచదార అవి లెక్క చెప్పాడు- వ్రాసుకుంటూ ఇప్పటివరకూ అమ్మిన పంచదారఎంత? అవి అంటూ లేచాడు- చకింగు ఇన్సపెక్టరు ఇంకా ఏ చోట ఎంటరు చెయ్యలేదండీ అన్నాడు షాహుంకారు.

ఏడవాలనుకున్న ఏడుగురి మొఖాలు లోలోపల నవ్వుకున్నాయి- వడ్డించేవాడు మనవాడైతే కడపంక్తిని కూర్చోమన్నారు పెద్దలు- కాని తత్ సిద్ధాంతం నేటికి విరుద్ధమయ్యిండి అన్నాడు వొక వ్యాకరణ పండితుడు. పంచదార మాట వినగానే వ్యాకరణము జ్ఞాపకమువచ్చి- "అలస్యము అయితే అయిందికాని నిండు కుండలతో పోతున్నాము- అని అంటూ నంచీలునింపుకుని వెళ్ళిపోయారు.